RNI NO.TELTEL/2022/83842

PRABHATA GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

వరంగల్ | సంచిక 270 | సంపుటి 4 | ఆదివారం | 28-06-2026 | పేజీలు 4 | వెల 3/-


ప్రభాత గమనం తెలుగు దినపత్రిక

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374




## ప్రయివేట్ విద్యాసంస్థల 'ఫీజుల' దందా!

- నిబంధనలు బేఖాతరు.. కనీస వసతులు శూన్యం
- అనుమతులు లేని పాఠశాలలు..
- ఒకే రిజిస్ట్రేషన్ తో పలు బ్రాంచీలు.. ప్లేగ్రౌండ్లు లేకుండానే బోధన..!
- ఫీజుల పేరిట లక్షల వసూళ్లు..
- పుస్తకాలు, యూనిఫాంలు కూడా స్కూల్ నుంచే కొనాలంటూ ఒత్తిడి!
- హనుమకొండ జిల్లాలో ప్రైవేట్ స్కూళ్ల మాయాజాలం
- టాస్క్ ఫోర్స్ తనిఖీలు చేపట్టాలని తల్లిదండ్రుల డిమాండ్

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండ జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, అక్రమాలు మునుపెన్నడూ లేని స్థాయిలో శృతిమించుతుండటంతో తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. విద్యా రంగాన్ని సేవా దృక్పథంతో కాకుండా లాభాలార్జించే పక్కా వ్యాపారంగా మార్చేసి, ఎల్ కేజీ విద్యార్థుల నుంచి హైస్కూల్ వరకు లక్షలాది రూపాయల ఫీజులను దండుకుంటూ వేలాది కుటుంబాల ఆర్థిక పరిస్థితిని యాజమాన్యాలు ఛిన్నాభిన్నం చేస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా బేఖాతరు చేస్తూ అడ్మిషన్, కంప్యూటర్, స్మార్ట్ క్లాస్ పేరిట అదనపు వసూళ్లకు పాల్పడటమే కాకుండా.. యూనిఫాంలు, పుస్తకాలను తాము సూచించిన దుకాణాల్లోనే రెండింతలు, మూడింతలు ధరలకు కొనాలని నిర్బంధిస్తూ, ప్రశ్నించిన వారిపై వివక్ష చూపుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. జిల్లాలోని మొత్తం 170 ప్రైవేట్ పాఠశాలల్లో దాదాపు 50కి పైగా స్కూళ్లు కనీస ప్రభుత్వ అనుమతులు, ఒకే రిజిస్ట్రేషన్ తో పలు బ్రాంచీలు నడపడం, ఆటస్థలాలు (ప్లేగ్రౌండ్స్), ఫైర్ సేఫ్టీ, సీసీ కెమెరాల వంటి కనీస మౌలిక వసతులు మరియు భద్రతా ప్రమాణాలు లేకుండానే యథేచ్ఛగా నడుస్తున్నాయని తెలుస్తోంది. విద్యాశాఖ అధికారుల తనిఖీలు నామమాత్రంగానే సాగుతున్నాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో.. ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను రంగంలోకి దించి క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని, నిబంధనలు ఉల్లంఘించిన విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, గుర్తింపు రద్దు చేయాలని ప్రజాసంఘాలు, తల్లిదండ్రులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

— వరంగల్ క్రైమ్ బ్యూరో (ప్రభాత గమనం)




### కాంగ్రెస్ నేతలు మాట తప్పారు

- ఫార్మాసిటీ భూములను రైతులకు తిరిగి ఇస్తామన్న హామీ నీటి మూటలే..
- 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : కేటీఆర్

### 107 తహసీల్దార్ కార్యాలయాలకు కొత్త భవనాలు...

- ఒక్కో భవనానికి రూ.2.25 కోట్లు మంజూరు..
- సొంత భవనాలకు ప్రభుత్వ ఆమోదం

హైదరాబాద్, జూన్ 27(ప్రభాత గమనం):


అద్దె భవనాల్లో లేదా శిథిలావస్థలో కొనసాగుతున్న 107 తహసీల్దార్ కార్యాలయాలకు కొత్త సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభాత గమనం సేకరించిన వివరాల ప్రకారం, ఒక్కో కార్యాలయ భవనం నిర్మాణానికి రూ.2.25 కోట్లు మంజూరు చేయనున్నారు. దీంతో రెవెన్యూ సేవలు మరింత మెరుగుపడి, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణంలో సేవలు అందుబాటులోకి రానున్నాయి.




### 'కౌశల్ మహోత్సవ్'తో 5 వేల మందికి ఉపాధి!

- ఒకే వేదికపైకి 50కి పైగా ప్రముఖ కంపెనీలు
- యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి :ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- కిట్స్ కళాశాలలో మెగా జాబ్ మేళా ప్రారంభం

కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'కౌశల్ మహోత్సవ్–2026' ద్వారా తెలంగాణ యువతకు భారీ స్థాయిలో ఉపాధి, అప్రెంటిస్ షిప్ అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్ (KITS) కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఈ మెగా ఉపాధి మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ విద్యాసంస్థల చైర్మన్ వొడితల సతీష్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తదితరులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.




### పొంచి ఉన్న ముప్పు..


- 'గార్ల-డోర్నకల్' ప్రధాన రహదారిపై ప్రమాద ఘంటికలు
- పది మోరీల మలుపు వద్ద ప్రమాదకరంగా మారిన వృక్షం
- నెల రోజులుగా పట్టించుకోని అధికారులు!
- గతంలోనూ ఇక్కడే అనేక ప్రమాదాలు.. అయినా మారని పరిస్థితి
- నిద్రమత్తులో ఆర్అండ్ బీ, పంచాయతీ అధికారులు

రోజుకు వేలాది మంది ప్రయాణించే ప్రధాన రహదారి! కానీ అక్కడ ఉన్న పరిస్థితి చూస్తే మాత్రం పాలకులు, అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. గార్ల-డోర్నకల్ డబుల్ రోడ్డుపై గల 'పది మోరీల' మలుపు వద్ద గత నెల రోజులుగా ఒక పెద్ద చెట్టు విరిగిపడి, రోడ్డుకు అడ్డంగా మృత్యుఘంటికలు మోగిస్తోంది. "జాగ్రత్త.. ఇక్కడ ప్రమాదం పొంచి ఉంది" అంటూ ప్రయాణికులను వెక్కిరిస్తున్నట్లుగా ఉన్న ఆ చెట్టును తొలగించే నాథుడే కరువయ్యాడు.ఈ ప్రాంతం ఇప్పటికే ప్రమాదకరమైన వంకర (మలుపు) రోడ్డుగా గుర్తింపు పొందింది. గతంలో ఇక్కడ జరిగిన అనేక రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది తీవ్రంగా గాయపడగా, మరికొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. ఇటువంటి బ్లాక్ స్పాట్ (ప్రమాద ప్రాంతం) వద్ద కనీస జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు, నెల రోజులుగా రోడ్డుపైనే చెట్టు కొమ్మలు అడ్డంగా ఉన్నా పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రముఖ నటుడు, దర్శకుడు భాగ్యరాజ్ కన్నుమూత

- చెన్నై అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి
- శోకసంద్రంలో తమిళ సినీ పరిశ్రమ

హైదరాబాద్, జూన్ 27(ప్రభాత గమనం):



తమిళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు, దర్శకుడు కె. భాగ్యరాజ్ (73) శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆకస్మిక గుండెపోటుతో చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 1953లో ఈరోడ్ జిల్లా వెల్లాంకోయిల్లో జన్మించిన భాగ్యరాజ్, ప్రముఖ దర్శకుడు భారతిరాజా వద్ద సహాయ దర్శకుడిగా సినీ ప్రస్థానం ప్రారంభించి, అనంతరం నటుడిగా, దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించారు. ఇటీవల భారతిరాజా మరణించగా, ఇప్పుడు ఆయన శిష్యుడు భాగ్యరాజ్ కూడా కన్నుమూయడం తమిళ సినీ పరిశ్రమను విషాదంలో ముంచెత్తింది.

### 15 రోజుల్లో పరకాలను 'క్లీన్ సిటీ'గా తీర్చిదిద్దుతాం!




- 2027 డిసెంబర్ నాటికి అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం
- మున్సిపల్ సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి..
- స్వచ్ఛ ఆటోలకు జీపీఎస్ ట్రాకింగ్
- పురపాలక సంఘం సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

పరకాల పట్టణాన్ని రానున్న 15 నుంచి 20 రోజుల్లో పరిశుభ్రమైన 'క్లీన్ సిటీ'గా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగు నీటి పారుదల, పట్టణాభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. శనివారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ అధ్యక్షతన పురపాలక సంఘ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో పాటు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

### ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి




- ఇంటి నంబర్, బిల్డింగ్ పర్మిషన్ కోసం లంచం డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు

# హామీలకేనా 'అభయహస్తం'..

- ఆడబిడ్డల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు చల్లింది
- విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్ల హామీ ఏమైంది?
- తక్షణమే జీవో విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవు
- మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ ఆగ్రహం

**గార్ల, జూన్ 27 (ప్రభాత గమనం) :**



ఎన్నికల సమయంలో విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇది విద్యార్థినుల భవిష్యత్తుతో ఆడుకోవడమేనని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన గార్లలో విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ మార్క్ నమ్మకద్రోహంపై మండిపడ్డారు."మాట ఇస్తే మడమ తిప్పం" అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, నేడు ఆడబిడ్డల ఆశలపై నీళ్లు చల్లిందని విమర్శించారు. ఎన్నికల కురుక్షేత్రంలో ఓట్లే లక్ష్యంగా 18 ఏళ్లు పైబడిన ప్రతి చదువుకునే యువతికి "ఎలక్ట్రిక్ స్కూటర్" ఇస్తామని రంగుల కలలు చూపించిందని, ఆ మేనిఫెస్టోను నమ్మి ఓట్లేసిన విద్యార్థినులకు నేడు 'పెద్ద సున్నా' మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం గద్దెనెక్కి 30 నెలలు (900 రోజులు) గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క ఆడబిడ్డకు కూడా ఎలక్ట్రిక్ స్కూటర్ ఇచ్చిన దాఖలాలు లేవని రమేష్ దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికీ పరిపాలనా వైఫల్యమేనని, విద్యార్థి లోకాన్ని చేతకానివారిగా చూస్తున్న ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. ఏసీ రూముల్లో కూర్చునే పాలకులకు.. ప్రతిరోజూ కిలోమీటర్ల కొద్దీ నడుస్తూ, ఆటోలు, బస్సుల కోసం నానా అవస్థలు పడుతూ కాలేజీలకు వెళ్తున్న విద్యార్థినుల కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు."ఇది కేవలం ఒక స్కూటర్ సమస్య కాదు.. మా ఆడబిడ్డల చదువుకు, వారి ఆత్మగౌరవానికి మరియు ఈ ప్రభుత్వం ఆడిన దగాకు సంబంధించిన ప్రశ్న" అని ఆయన పేర్కొన్నారు.ఫ్లెక్సీలపై ముఖ్యమంత్రి, మంత్రుల బొమ్మలు నవ్వుతూ కనిపిస్తున్నాయని, కానీ క్షేత్రస్థాయిలో విద్యార్థినుల కన్నీళ్లు చూసైనా ప్రభుత్వంలో మార్పు రావాలని హితవు పలికారు. కుర్చీ ఎక్కడానికి ఆడబిడ్డల ఓట్లు కావాలి కానీ, వారి ప్రయాణానికి స్కూటర్లు ఇవ్వడానికి బడ్జెట్ లేదా అని నిలదీశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని, తక్షణమే అర్హులైన ప్రతి విద్యార్థినికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇచ్చేందుకు జీవో (G.O.) విడుదల చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, రాబోయే రోజుల్లో "స్కూటర్ ఇవ్వని ప్రభుత్వానికి.. ఓటు ఎందుకు?" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కాలేజీ గేటు ముందు, ప్రతి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులను విద్యార్థి లోకం తరపున నిలదీయడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# ఓటరు జాబితా ప్రత్యేక పరిశీలనకు ప్రజలు సహకరించాలి

- సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ పిలుపు

**గార్ల, జూన్ 28 (ప్రభాత గమనం) :**




తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక పరిశీలన ప్రక్రియకు ప్రజలందరూ పూర్తి స్థాయిలో సహకరించి విజయవంతం చేయాలని గార్ల మండల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత ప్రాధాన్యమైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ....."ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి. జాబితాలో పేర్లు, తప్పులు లేదా దొర్లిన పొరపాట్లను గుర్తించి, వెంటనే సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేసుకోవాలి."కొత్తగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి.ఇళ్లు మారిన వారు లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు తమ చిరునామా మార్పుల కోసం తగిన దరఖాస్తులను సమర్పించాలి.ఎన్నికల సంఘం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి అపోహలకు లోనుకాకుండా నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి... ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలం" అని నినదిస్తూ, ఈ ప్రత్యేక పరిశీలనను విజయవంతం చేయాల్సిందిగా దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు.




# ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి...

- ఇంటి నంబర్, బిల్డింగ్ పర్మిషన్ కోసం లంచం డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు

**ఖమ్మం, జూన్ 27(ప్రభాత గమనం):**

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణపురం గ్రామ పంచాయతీ సెక్రటరీ తమ్మిశెట్టి సురేష్ బాణపురంలో చిన్న షెడ్ వేస్తుంటే, దానికి ఇంటి నెంబర్,బిల్డింగ్ పర్మిషన్ కోసం రైతు వేదిక వద్ద రూ 25,వేలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డిఎస్పీ వై.రమేష్ దాడి చేసి పట్టుకున్నారు..



# పొంచి ఉన్న ముప్పు..

- 'గార్ల-డోర్నకల్' ప్రధాన రహదారిపై ప్రమాద ఘంటికలు
- పది మోరీల మలుపు వద్ద ప్రమాదకరంగా మారిన వృక్షం
- నెల రోజులుగా పట్టించుకోని అధికారులు!
- గతంలోనూ ఇక్కడే అనేక ప్రమాదాలు.. అయినా మారని పరిస్థితి
- నిద్రమత్తులో ఆర్ అండ్ బీ, పంచాయతీ అధికారులు

**గార్ల ,జూన్ 27 (ప్రభాత గమనం) :**

అది ఎక్కడో దట్టమైన అమెజాన్ అడవి కాదు.. రోజుకు వేలాది మంది ప్రయాణించే ప్రధాన రహదారి! కానీ అక్కడ ఉన్న పరిస్థితి చూస్తే మాత్రం పాలకులు, అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. గార్ల–డోర్నకల్ డబుల్ రోడ్డుపై గల 'పది మోరీల' మలుపు వద్ద గత నెల రోజులుగా ఒక పెద్ద చెట్టు విరిగిపడి, రోడ్డుకు అడ్డంగా మృత్యుఘంటికలు మోగిస్తోంది. "జాగ్రత్త.. ఇక్కడ ప్రమాదం పొంచి ఉంది" అంటూ ప్రయాణికులను వెక్కిరిస్తున్నట్లుగా ఉన్న ఆ చెట్టును తొలగించే నాథుడే కరువయ్యాడు.ఈ ప్రాంతం ఇప్పటికే ప్రమాదకరమైన వంకర (మలుపు) రోడ్డుగా గుర్తింపు పొందింది. గతంలో ఇక్కడ జరిగిన అనేక రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది తీవ్రంగా గాయపడగా, మరికొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. ఇటువంటి బ్లాక్ స్పాట్ (ప్రమాద ప్రాంతం) వద్ద కనీస జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు, నెల రోజులుగా రోడ్డుపైనే చెట్టు కొమ్మలు అడ్డంగా ఉన్నా పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దారి గుండా రోజుకు వేలాది మంది ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి వేళల్లో ఈ చెట్టు సరిగ్గా కనిపించక వాహనదారులు తృటిలో ప్రమాదాల నుండి తప్పించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా ఇటు ఆర్అండ్బీ అధికారులు గానీ, అటు స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది గానీ, కనీసం ఇక్కడి ప్రజాప్రతినిధులు గానీ స్పందించకపోవడం గమనార్హం. సమస్యను చూసీచూడనట్లు వదిలేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి."ఇంకెంతమంది ప్రాణాలు పోయాక స్పందిస్తారు?" అంటూ వాహనదారులు, స్థానిక ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు లేదా మానవత్వంతో స్పందించే స్వచ్ఛంద సంస్థలు, నాయకులు ఎవరైనా సరే.. తక్షణమే స్పందించి రహదారిపై అపాయకరంగా మారిన ఆ చెట్టును తొలగించాలని కోరుతున్నారు. ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాంగ్రెస్ నేతలు మాట తప్పారు

- ఫార్మాసిటీ భూములను రైతులకు తిరిగి ఇస్తామన్న హామీ నీటి మూటలే..
- 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : కేటీఆర్

**హైదరాబాద్, జూన్ 27 (ప్రభాత గమనం):**

ఫార్మాసిటీ భూములను రైతులకు తిరిగి ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాట నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ, ఫార్మాసిటీని రద్దు చేసి భూములను రైతులకు అప్పగిస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం అదే భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు వినియోగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. 'ఫ్యూచర్ సిటీ' పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రైతుల ప్రయోజనాలను పక్కనపెట్టిందని కేటీఆర్ విమర్శించారు. ఫార్మాసిటీ భూములను రైతులకు తిరిగి అప్పగిస్తూ ఎన్నికల హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.





# 'పల్స్ పోలియో' ను విజయవంతం చేయాలి

- ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి
- ప్రతి చిన్నారిని చేరుకునేలా సమగ్ర కార్యాచరణ
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**హనుమకొండ, జూన్ 27(ప్రభాత గమనం):**

పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, జననం నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పిలుపునిచ్చారు. "నిండు ప్రాణానికి రెండు చుక్కలు" అనే నినాదంతో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల 84,301 మంది చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ అందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 460 పోలియో బూత్‌లు, 27 మొబైల్ బృందాలు, 12 ట్రాన్సిట్ బృందాలు, 27 పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు 1,804 మంది సిబ్బందిని నియమించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 28వ తేదీ (ఆదివారం) జిల్లాలోని గ్రామ పంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అనంతరం 29, 30 తేదీల్లో మొదటి రోజు వ్యాక్సిన్ తీసుకోలేని చిన్నారులను గుర్తించి ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. పోలియో నిర్మూలనలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో ఏ ఒక్క చిన్నారి కూడా వ్యాక్సిన్‌కు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని, సమీప పోలియో కేంద్రానికి తమ చిన్నారులను తీసుకువచ్చి రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి బాధ్యత అవసరమన్న అధికారులు
- డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన..

**మహబూబాబాద్, జూన్ 27 (ప్రభాత గమనం):**

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని స్నేహనగర్‌లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్), గూడూరులో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ రవి రాథోడ్, డీఎస్పీ తిరుపతిరావు, ఇన్‌చార్జి వెల్ఫేర్ అధికారి శిరీష, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) నిశాంత్ కుమార్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, డీవైఎస్‌వో జ్యోతి, విద్యాశాఖ అధికారులు శ్రీరాములు, అప్పారావు, పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ తదితరులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ, జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ప్రత్యేక చర్యలు చేపట్టారని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడంతో పాటు, రాత్రి వేళల్లో మఫ్టీలో పోలీసులు గంజాయి సేవించే వారిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గంజాయి సాగు, రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 1098 నంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు నగదు ప్రోత్సాహకం కూడా అందజేస్తామని తెలిపారు. బాల్యవివాహాల నివారణ కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి ఇప్పటివరకు సుమారు 100 బాల్యవివాహాలను అడ్డుకున్నామని డీఎస్పీ వెల్లడించారు. అనంతరం విద్యార్థులు డ్రగ్స్ నిర్మూలనపై



ప్రసంగాలు, పాటలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు చిరంజీవి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దశాబ్దాల నిరీక్షణకు తెర





- సాకారమవుతున్న రాంపురం-గార్ల పాకాల హై లెవెల్ బ్రిడ్జి కల
- యుద్ధప్రాతిపదికన సాగుతున్న పనులు
- 20 రోజుల వ్యవధిలోనే 9 పిల్లర్ల నిర్మాణం పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు
- పాలకుల చొరవ, ప్రతిపక్షాల పోరాటాల ఫలితమే ఈ విజయం

**గార్ల, జూన్ 27 (ప్రభాత గమనం) :**

ఆ గిరిజన పల్లెల దశాబ్దాల కన్నీళ్లకు త్వరలోనే తెరపడనుంది. వర్షాకాలం వస్తే బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయి, ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని బతికే రాంపురం, మద్దివంచ గ్రామ పంచాయతీల ప్రజల రహదారి కల ఎట్టకేలకు సాకారమవుతోంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రాంపురం – గార్ల పాకాల ఏటిపై 'హై లెవెల్ బ్రిడ్జి' నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభం కావడంతో ఏజెన్సీ ప్రజల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి.గతంలో వర్షాలు పడితే చాలు, దాదాపు మూడు నెలల పాటు ఈ ప్రాంత ప్రజల పరిస్థితి నరకప్రాయంగా మారేది. పాకలేరు ఉధృతంగా ప్రవహించడంతో, ఆరు నుండి ఎనిమిది కిలోమీటర్ల మేర అదనంగా ప్రయాణించాల్సి వచ్చేది. అంతకంటే ఘోరమైన విషయం ఏమిటంటే.. అత్యవసర పరిస్థితుల్లో వేరే దారి లేక రైల్వే బ్రిడ్జిపై నుండి దాటుతూ, అలాగే పాకలేటి ఉధృతిలో కొట్టుకుపోయి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు, మరెంతో మంది గాయాలపాలయ్యారు. ఈ ప్రాణ సంకటాన్ని తట్టుకోలేక ఎర్రజెండాల ఆధ్వర్యంలో, వివిధ రాజకీయ పార్టీల ఐక్య ఫ్రంట్‌గా దశాబ్దాలుగా ఉద్యమాలు, పోరాటాలు సాగాయి.ఈ బ్రిడ్జి, రహదారి సౌకర్యంతో కేవలం రాంపురం, మద్దివంచ ప్రజలకే కాకుండా.. గార్ల, డోర్నకల్, కొరివి, మహబూబాబాద్, నెల్లికుదురు వంటి అనేక మండలాల పరిధిలోని సుమారు 20 వేల మంది ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలిగిపోనున్నాయి. గార్ల, ఖమ్మం వంటి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ మార్గం ద్వారా సమయం, దూరం చాలా వరకు కలిసిరానుంది.ప్రజల దశాబ్దాల మనోవేదనను, ప్రజాందోళన తీవ్రతను గుర్తించిన ప్రజాప్రతినిధులు ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యంగా గార్ల, రాంపురం మండలాల ఆప్తులు, రాజ్యసభ సభ్యులు వేం నరేంద్ర రెడ్డిలతో పాటు మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ బలరాం నాయక్ ల పట్టుదల, ప్రత్యేక శ్రద్ధతో ఈ బ్రిడ్జి మంజూరైంది.

రైల్వే మూడో లైన్ పక్కనే నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి పనులు ప్రస్తుతం యమ స్పీడుగా సాగుతున్నాయి. కేవలం 20 రోజుల వ్యవధిలోనే మొత్తం 11 పిల్లర్లకు గాను 9 పిల్లర్ల నిర్మాణం పూర్తయినట్లు సంబంధిత సిబ్బంది తెలిపారు. మిగిలిన రెండు పిల్లర్ల బెడ్స్ సిద్ధంగా ఉన్నాయని, పాకాల ఏటిలో నీటి ప్రవాహం కాస్త తగ్గగానే వాటిని కూడా పూర్తి చేస్తామని నిర్మాణ సిబ్బంది వెల్లడించారు.ఈ సందర్భంగా రాంపురం గ్రామ ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రవి, ఉపసర్పంచ్ సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆడెపు వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు వెంకట్ రెడ్డి, లచ్చు నాయక్ తదితరులు పనుల పురోగతిని వివరించారు.ఏదేమైనా, అధికార పార్టీ నాయకుల పట్టుదల, ప్రతిపక్షాల సుదీర్ఘ పోరాటాల ఒత్తిడి కలగలిసి దశాబ్దాల నాటి సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం లభించింది. పనులు యుద్ధప్రాతిపదికన సాగుతుండటంతో రాంపురం, మద్దివంచ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇకపై తమ ప్రయాణ కష్టాలు తీరినట్లేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మహిళా పోలీస్ స్టేషన్‌కు కొత్త భవనం

- పూర్వ సీఆర్పీఎఫ్ క్యాంపులో స్థలాన్ని పరిశీలించిన సీపీ సన్‌ప్రీత్ సింగ్
- ప్రస్తుతం సుబేదారి పీఎస్ లో కొనసాగుతున్న మహిళా పీఎస్

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**


మహిళలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు నూతన మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శనివారం సంబంధిత పోలీసు అధికారులతో కలిసి భీమారం ప్రాంతంలోని పూర్వ సీఆర్పీఎఫ్ క్యాంపులో స్థల పరిశీలన నిర్వహించారు. ప్రస్తుతం సుబేదారి పోలీస్ స్టేషన్ ఆవరణలో కొనసాగుతున్న మహిళా పోలీస్ స్టేషన్‌ను ప్రజలకు మరింత చేరువగా, సౌకర్యవంతమైన ప్రాంతంలో ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ పరిశీలన చేపట్టారు. హనుమకొండ జిల్లా నలుమూలల నుంచి వచ్చే మహిళా బాధితులు సులభంగా చేరుకునే విధంగా, ప్రజా రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా, అవసరమైన మౌలిక వసతులు కల్పించే అంశాలను కమిషనర్ పరిశీలించారు. అదే ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌కు అవసరమైన స్థలం, బాధితులు మరియు సందర్శకుల కోసం వాహన పార్కింగ్, నిరీక్షణ ప్రాంతాలు, ఇతర సదుపాయాలపై అధికారులతో చర్చించి తగిన సూచనలు చేశారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వరంగల్ నగరంలోని గోపాలస్వామి దేవాలయం సమీపంలో ఉన్న పూర్వ రీజినల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ భవనం, కాకతీయ వైద్య కళాశాల సమీపంలోని పోలీస్ శాఖకు చెందిన స్థలాలను కూడా కమిషనర్ పరిశీలించారు. కమిషనరేట్ ఆధీనంలో ఉన్న ఈ స్థలాలను భవిష్యత్‌లో ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఎలా వినియోగించాలి, ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలనే అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, క్రైమ్స్ ఏసీపీ సదయ్య, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, కేయంసీ, సీసీఎస్, మట్టెవాడ, వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, రాఘవేందర్, కరుణాకర్, సుజాత, ఆర్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య
- ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా కాలేజీల బంద్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపు
- కలెక్టరేట్లు, ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడికి హెచ్చరిక

**హైదరాబాద్, జూన్ 27 (ప్రభాత గమనం):**



రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని యథావిధిగా కొనసాగించి, రూ.8 వేల కోట్ల మేర పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే అదే రోజు జిల్లా కలెక్టరేట్లు, ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా రాష్ట్రంలోని సుమారు 18 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆర్. కృష్ణయ్య విమర్శించారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేసి, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.



# డిపిఓ కార్యాలయంలో ఎస్పీ తనిఖీ

**ప్రభాత గమనం. వరంగల్ క్రైమ్ బ్యూరో :**

వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ కార్యాలయం (డీపీఓ)లోని అడ్మినిస్ట్రేటివ్(పరిపాలన విభాగం) కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహిస్తున్న పరిపాలనా రికార్డులు, సర్వీస్ రిజిస్టర్లు, ఫైళ్ల నిర్వహణ, అధికారిక పత్రాలు, పెండింగ్ అంశాలు, కార్యాలయ నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి సక్రమంగా నిర్వహించాలని, పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కార్యాలయ నిర్వహణ ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు.



# ములుగు జిల్లాలో విషాదం...

- పిడుగు పాటుకు రైతు సహా 21 ఆవులు మృతి
- తాడ్వాయి మండలం అంకంపల్లిలో ఘటన

**ములుగు జూన్ 27(ప్రభాత గమనం):**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం అంకంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి విషాదకర ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం కురుస్తున్న సమయంలో పిడుగు పడటంతో రైతు మృతి చెందడంతో పాటు 21 ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికుల వివరాల ప్రకారం, పశువుల యజమాని సమ్మయ్య తన ఆవులను ఇంటి సమీపంలోని పొలంలో కట్టివేశాడు. రాత్రి సమయంలో భారీ వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు సంభవించగా, ఒక్కసారిగా పిడుగు ఆ ప్రాంతంపై పడింది. దీంతో అక్కడే ఉన్న సమ్మయ్యతో పాటు 21 ఆవులు మృతి చెందినట్లు సమాచారం. ఒక్కసారిగా రైతు ప్రాణాలు కోల్పోవడంతో పాటు భారీ సంఖ్యలో పశువులు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటనతో పశువుల యజమానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తక్షణ సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు, రైతులు చెట్ల కింద లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

# మైనర్ పై లైంగిక నేరానికి పాల్పడిన నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష

- మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యం
- ఆకృత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో**

వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం.60/2020 కేసులో భారతీయ శిక్షాస్మృతి తో పాటు పోక్సో చట్టం సెక్షన్లు 8, 12 కింద విచారణ జరిపిన అనంతరం ములుగు ప్రధాన జిల్లా & సెషన్స్ న్యాయమూర్తి మరియు ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్య చంద్రకళ వాజేడు మండలం పూసూరు గ్రామం కు చెందిన నిందితుడు కోరం వసంత రావు (36 సంవత్సరాలు ) (డ్రైవర్) కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.6,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో మొదటి దర్యాప్తు అధికారిగా ఎస్ ఐ కె. తిరుపతి రావు(ప్రస్తుత వెంకటాపురం ఎస్ ఐ ) శాస్త్రీయ ఆధారాలు, పటిష్టమైన సాక్ష్యాలను సేకరించి సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించారు. ఈ కేసు విచారణను జిల్లా పోలీసు శాఖ తరఫున నిరంతరం పర్యవేక్షిస్తూ కోర్టుకు సరైన ఆధారాలు సమర్పించి నిందితుడికి శిక్షపడేలా కోర్టు మానిటరింగ్ అధికారి డీఎస్పీ (డీసీఆర్బీ) కిషోర్ కుమార్ నిరంతరం పర్యవేక్షించగా, కోర్టు లైజనింగ్ అధికారులు జి. నాగరాజు, ఎస్.ఐ. మరియు ఎల్. కుమారస్వామి, ఏఎస్ఐ సమన్వయంతో పనిచేశారు. ప్రభుత్వం తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. రామ్ సింగ్ కేసును సమర్థవంతంగా వాదించి న్యాయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే ప్రస్తుతం వాజేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం. రమేష్ , స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె. సతీష్ తమ వంతు కృషి చేసారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధితులకు న్యాయం అందించేందుకు ములుగు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని జిల్లా పోలీసు శాఖ తెలిపింది. కాగా దోషులకు శిక్ష పడడంలో కృషి చేసిన అధికారులందరినీ జిల్లా ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్ అభినందించారు






# వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేయలేదని పోలీస్ స్టేషన్‌కు మహిళ

- బంజారాహిల్స్‌లో చోటుచేసుకున్న విచిత్ర ఘటన
- గ్రూప్ నుంచి తొలగించడంపై పోలీసులకు ఫిర్యాదు..

**హైదరాబాద్, జూన్ 27 (ప్రభాత గమనం):**

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ విచిత్ర ఘటన చోటుచేసుకుంది. స్థానిక సమస్యలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్‌లో తిరిగి చేర్చలేదంటూ ఓ మహిళ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. పోలీసుల సమాచారం ప్రకారం, స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్‌లో రాజకీయాలకు సంబంధించిన పోస్టులు చేయవద్దని గ్రూప్ అడ్మిన్ సభ్యులకు సూచించారు. అయినప్పటికీ ఓ మహిళ రాజకీయ సందేశాలను వరుసగా షేర్ చేయడంతో అడ్మిన్ ఆమెను గ్రూప్ నుంచి తొలగించినట్లు తెలిసింది. తర్వాత తిరిగి గ్రూప్‌లో చేర్చాలని మహిళ కోరగా, అడ్మిన్ నిరాకరించినట్లు సమాచారం. దీంతో ఆమె నేరుగా బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై పోలీసులు ఇరువర్గాల వాదనలు విని సమస్యను సామరస్యంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఈ సంఘటన స్థానికంగా ఆసక్తికర చర్చకు దారితీసింది.

# బైక్ దొంగ అరెస్టు

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్లపల్లి గ్రామంలో 29-03-2026న జరిగిన ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలు, మోటార్ సైకిల్ దొంగతనం కేసును మొగుళ్లపల్లి పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు దాసరి మురళీకృష్ణ (30), మునగలవీడు గ్రామం, నెల్లికుదురు మండలం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగింది. 27-06-2026 రోజున ఉదయం 9:30 కు మొగుళ్లపల్లి మండలంలోని పాత ఎస్సీపేట బస్ స్టాండ్ వద్ద వాహనాల తనిఖీల సందర్భంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు చోరీ చేసిన బజాజ్ పల్సర్ 150 సీసీ మోటార్ సైకిల్ (TG-25-9933)పై ప్రయాణిస్తూ పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. విచారణలో నిందితుడు తన తండ్రి దాసరి నర్సయ్య (A2), తమ్ముడు దాసరి గణేష్ (A3)తో కలిసి పర్లపల్లి గ్రామంలో మూడు చోట్ల చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. ఈ ఘటనలో ఒక బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్, రూ.5,000 నగదు, బంగారు, వెండి ఆభరణాలను అపహరించినట్లు వెల్లడించాడు. చోరీ చేసిన ఆభరణాలను విక్రయించి వచ్చిన డబ్బును వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేసినట్లు తెలిపాడు. నిందితుడి వద్ద నుండి చోరీకి గురైన బజాజ్ పల్సర్ 150 సీసీ మోటార్ సైకిల్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు రాష్ట్రంలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన 42కు పైగా ఇంటి చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్న హ్యాబిచ్యువల్ ఆఫెండర్ అని తేలింది. ఈ కేసులో మిగిలిన నిందితులు దాసరి నర్సయ్య (A2), దాసరి గణేష్ (A3) పరారీలో ఉండగా, వారి అరెస్టు కోసం ప్రత్యేక గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ కేసును చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. మల్లేష్ పర్యవేక్షణలో, మొగుళ్లపల్లి ఎస్ఐ. ఎం.సురేష్ తమ సిబ్బందితో కలిసి ఛేదించి నిందితుడిని అరెస్టు చేసి, చోరీకి గురైన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో చోరీలు,ఆస్తి నేరాలకు పాల్పడే నేరస్థులపై కఠిన చర్యలు కొనసాగుతాయి. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు భూపాలపల్లి జిల్లా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారు. రాత్రి వేళల్లో ఇళ్లకు బలమైన తాళాలు వేయడం, విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.






# 'కౌశల్ మహోత్సవ్'తో 5 వేల మందికి ఉపాధి!

- ఒకే వేదికపైకి 50కి పైగా ప్రముఖ కంపెనీలు
- యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- కిట్స్ కళాశాలలో మెగా జాబ్ మేళా ప్రారంభం

**వరంగల్ క్రైమ్ బ్యూరో (ప్రభాత గమనం):**

కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'కౌశల్ మహోత్సవ్–2026' ద్వారా తెలంగాణ యువతకు భారీ స్థాయిలో ఉపాధి, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్ (KITS) కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఈ మెగా ఉపాధి మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ విద్యాసంస్థల చైర్మన్ వొడితల సతీష్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తదితరులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

### అందరికీ సమాన అవకాశాలు

అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ఈ మహోత్సవం ద్వారా 50కి పైగా ప్రముఖ కంపెనీలు ఒకే వేదికపైకి వచ్చి 5,000కు పైగా ఉద్యోగాలు, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. వేలాది మంది యువతీయువకులు నేరుగా ఇంటర్వ్యూల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తోందని చెప్పారు. కేవలం డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన వారికే కాకుండా.. ఐటీఐ, డిప్లొమా అభ్యర్థులు, స్కూల్ డ్రాపౌట్స్ (చదువు మధ్యలో ఆపేసిన వారు) సహా ప్రతి ఒక్కరికీ వారి నైపుణ్యానికి అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు అందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని వివరించారు.

### పట్టుదలే విజయ రహస్యం

విద్యార్హతలతో పాటు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారానే నేటి పోటీ ప్రపంచంలో విజయాన్ని సాధించవచ్చని యువతకు నాగరాజు సూచించారు. "ఇంటర్వ్యూలలో ఈసారి ఎంపిక కాకపోయినా నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ (నైపుణ్యాభివృద్ధి) శిక్షణను వినియోగించుకుని మరింత మెరుగైన అవకాశాలకు సిద్ధం కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తన జీవిత అనుభవాలను పంచుకుంటూ.. సాధారణ కుటుంబం నుంచి కష్టపడి చదువుకుని, తల్లిదండ్రుల ఆశీర్వాదంతో ఐపీఎస్ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. స్పష్టమైన లక్ష్యం ఉంటే పట్టుదలతో శ్రమించి ప్రతి యువకుడు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. కార్యక్రమం ముగింపులో భాగంగా ఇంటర్వ్యూలలో వివిధ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యేలు, ప్రముఖుల చేతుల మీదుగా జాబ్ ఆఫర్ లెటర్లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, కిట్స్ విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బందితో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్ బదిలీ

- ఏఆర్ కు అటాచ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు
- ఆరోపణలపై విచారణకు ఆదేశాలు
- నివేదిక వచ్చే వరకు ఏఆర్ లో కొనసాగనున్న ఇన్ స్పెక్టర్

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావును ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్)కు అటాచ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావుపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు వాటిని తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించి పూర్తి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. విచారణ పూర్తై నివేదిక అందే వరకు శ్రీధర్‌రావును ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ విధుల నుంచి తప్పించి ఏఆర్‌కు అటాచ్ చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. విచారణలో వాస్తవాలు తేలిన అనంతరం తదుపరి పరిపాలనా చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలీస్ శాఖలో పారదర్శకత, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఆరోపణలు వచ్చిన అధికారులపై నిష్పాక్షిక విచారణ నిర్వహించడం శాఖలో సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమని అధికారులు పేర్కొంటున్నారు. కాగా, విచారణ పూర్తయ్యే వరకు శ్రీధర్‌రావుపై వచ్చిన ఆరోపణలు ఇంకా నిర్ధారణ కాలేదని, విచారణ నివేదిక ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.




# ప్రయివేట్ విద్యాసంస్థల 'ఫీజుల' దందా!

- నిబంధనలు బేఖాతరు.. కనీస వసతులు శూన్యం
- అనుమతులు లేని పాఠశాలలు..
- ఒకే రిజిస్ట్రేషన్ తో పలు బ్రాంచీలు.. ప్లేగ్రౌండ్లు లేకుండానే బోధన..!
- ఫీజుల పేరిట లక్షల వసూళ్లు..
- పుస్తకాలు, యూనిఫాంలు కూడా స్కూల్ నుంచే కొనాలంటూ ఒత్తిడి!
- హనుమకొండ జిల్లాలో ప్రైవేట్ స్కూళ్ల మాయాజాలం
- టాస్క్ ఫోర్స్ తనిఖీలు చేపట్టాలని తల్లిదండ్రుల డిమాండ్

**వరంగల్ క్రైమ్ బ్యూరో (ప్రభాత గమనం):**

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండ జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల అక్రమాలు, ఫీజుల దోపిడీపై తల్లిదండ్రుల నుంచి తీవ్రస్థాయిలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. విద్యను సేవా రంగంగా కాకుండా లాభదాయక వ్యాపారంగా మార్చి వేలాది కుటుంబాల ఆర్థిక పరిస్థితిని విద్యాసంస్థలు దెబ్బతీస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్నారుల భవిష్యత్తు పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ, ప్రభుత్వ నిబంధనలను పక్కనబెట్టి కొన్ని యాజమాన్యాలు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

### అమాంతం పెంచేసిన ఫీజులు

జిల్లాలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల మోత మోగుతోంది. ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకే రూ. 20 వేల నుంచి రూ. 40 వేల వరకు, ప్రాథమిక తరగతులకు రూ. 40 వేల నుంచి రూ. 60 వేల వరకు, హైస్కూల్ విద్యార్థులకు రూ. 70 వేల నుంచి ఏకంగా రూ. లక్ష వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. కేవలం ట్యూషన్ ఫీజుతోనే ఆగకుండా.. అడ్మిషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫండ్, కంప్యూటర్ ఫీజు, స్మార్ట్ క్లాస్, యాక్టివిటీ, పరీక్షలు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజుల పేరుతో అదనపు బాదుడు బాదుతున్నారు. అడ్మిషన్ సమయంలోనే సగం ఫీజు కట్టించుకుంటున్నారని, ఫీజు చెల్లింపు ఆలస్యమైతే విద్యార్థులను క్లాసులకు రానివ్వమని, పరీక్షలు రాయించమని బెదిరింపులకు గురిచేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

> **ఒకే రిజిస్ట్రేషన్.. పలు బ్రాంచీలు!**
>
> జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాలలు పూర్తి స్థాయి ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. కొన్ని విద్యాసంస్థలు ఒకే రిజిస్ట్రేషన్ లేదా గుర్తింపు సంఖ్యతో పలు ప్రాంతాల్లో విడివిడిగా శాఖలు (బ్రాంచీలు) నడుపుతూ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయి. జిల్లాలో సుమారు 170 ప్రైవేట్ పాఠశాలలు ఉండగా, వాటిలో దాదాపు 50 వరకు పాఠశాలల అనుమతులు, మౌలిక వసతులపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, కొందరు ప్రభుత్వ ఉద్యోగులు సైతం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వహణలో భాగస్వామ్యులయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి.

### నిర్బంధ కొనుగోళ్లు.. ప్రశ్నిస్తే వివక్ష

మార్కెట్‌లో తక్కువ ధరలకే లభించే యూనిఫాంలు, షూస్, బెల్టులు, బుక్స్, స్టేషనరీ సామగ్రిని పాఠశాలలు సూచించిన నిర్దిష్ట బుక్ స్టోర్ల నుంచే కొనుగోలు చేయాలని యాజమాన్యాలు బలవంతం చేస్తున్నాయి. అక్కడ రెండింతలు, మూడింతలు ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు ఆర్జిస్తున్నారు. దీనిపై ఎవరైనా తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తే, వారి పిల్లలపై స్కూళ్లలో వివక్ష చూపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### ఆటస్థలాలు లేవు.. భద్రత శూన్యం

పిల్లల శారీరక వికాసానికి అత్యంత అవసరమైన ప్లేగ్రౌండ్లు (ఆట స్థలాలు) లేకుండానే మెజారిటీ పాఠశాలలు నడుస్తున్నాయి. సరిపడా తరగతి గదులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీరు, అగ్నిమాపక (ఫైర్ సేఫ్టీ) పరికరాలు, అత్యవసర భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలు వంటి కనీస మౌలిక వసతులు లేకపోయినా భారీ ఫీజులు గుంజుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కఠిన చర్యలు తీసుకోవాలి: విద్యావేత్తలు

విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నామమాత్రపు తనిఖీలు చేస్తూ అక్రమాలను వదిలేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి హనుమకొండ జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై సమగ్ర విచారణ జరపాలని తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థల గుర్తింపు రద్దు చేయాలని, భారీ జరిమానాలు విధించి క్రిమినల్ కేసులు నమోదు చేసినప్పుడే ఈ దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని స్పష్టం చేస్తున్నారు.

# ముగ్గురు గంజాయి స్మగ్లర్ల అరెస్టు

- పాలకుర్తిలో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- 1.8 కిలోల గంజాయి స్వాధీనం

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చర్యలు కొనసాగిస్తున్న పాలకుర్తి పోలీసులు కీలక విజయం సాధించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిర్వహించిన తనిఖీల్లో 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ దూలం పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది జూన్ 27న పాలకుర్తి బస్ స్టాండ్ పరిసరాల్లో వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న బ్యాగును పరిశీలించగా 1.8 కిలోల గంజాయి లభ్యమైంది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.90 వేలుగా అంచనా వేశారు. అలాగే రవాణాకు ఉపయోగించిన బ్యాగు, మూడు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో నిందితులు ఒడిశాలోని బరంపూర్ ప్రాంతానికి చెందిన అమర్ అనే వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఖాన్ అక్రమ్ యార్ మహమ్మద్, వాజిద్ సజ్జన్లకు సరఫరా చేసేందుకు తరలిస్తున్నట్లు వెల్లడించారు. నిందితులు ఒడిశా నుంచి రైలులో ప్రయాణిస్తూ వరంగల్ ప్రాంతంలో పోలీసు తనిఖీలు అధికంగా ఉన్నాయని గుర్తించి, పాలకుర్తి మీదుగా హైదరాబాద్ చేరుకోవాలని నిర్ణయించుకున్నట్లు విచారణలో తేలింది. బస్సు కోసం వేచి ఉండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన ముగ్గురు నిందితులు గుజరాత్ రాష్ట్రానికి చెందినవారని, కేసులో మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ దూలం పవన్ కుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది యాకయ్య, ప్రశాంత్ రెడ్డి, సురేష్, నరేష్‌లను పాలకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అభినందించారు. గంజాయి కొనుగోలు, విక్రయం, రవాణా, వినియోగం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, నిల్వలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.





# వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారిగా బి. బాలమాయాదేవి

- స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన బీసీ సంక్షేమ శాఖ కమిషనర్, ముఖ్య కార్యదర్శి (ఎఫ్ఏసి) బి. బాలా మాయా దేవి, ఐఏఎస్ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూల మొక్కను అందజేసి ప్రత్యేక అధికారికి హృదయపూర్వక స్వాగతం తెలిపారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కింద చేపట్టనున్న కార్యాచరణ, వివిధ శాఖల సమన్వయంపై చర్చించినట్లు సమాచారం. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంలో ప్రత్యేక అధికారి కీలక పాత్ర పోషించనున్నారని అధికారులు తెలిపారు. జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారంతో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు.

# 15 రోజుల్లో పరకాలను 'క్లీన్ సిటీ'గా తీర్చిదిద్దుతాం!

- 2027 డిసెంబర్ నాటికి అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం
- మున్సిపల్ సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి..
- స్వచ్ఛ ఆటోలకు జీపీఎస్ ట్రాకింగ్
- పరకాల పురపాలక సంఘం సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**వరంగల్ క్రైమ్ బ్యూరో (ప్రభాత గమనం):**

పరకాల పట్టణాన్ని రానున్న 15 నుంచి 20 రోజుల్లో పరిశుభ్రమైన 'క్లీన్ సిటీ'గా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగు నీటి పారుదల, పట్టణాభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. శనివారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ అధ్యక్షతన పురపాలక సంఘ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో పాటు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న పారిశుద్ధ్య లోపాలు, డ్రైనేజీ నిర్వహణ సమస్యలు, తాగునీటి ఎద్దడి, సిబ్బంది కొరతను సభ దృష్టికి తీసుకువచ్చారు. సభ్యులు ప్రస్తావించిన ప్రతి సమస్యపై ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందిస్తూ.. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

### 2027 డిసెంబర్ నాటికి వంద శాతం ప్రగతి




ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. 2027 డిసెంబర్ నాటికి పరకాల పట్టణంలోని అన్ని వార్డుల్లో వంద శాతం సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. స్లమ్ (నెలకొన్న వెనుకబడిన) ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జీ ప్లస్–2 విధానంలో గృహాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాకాలంలో ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, కొత్త డ్రైనేజీల నిర్మాణానికి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల అన్ని విభాగాల పనితీరును మున్సిపల్ కమిషనర్ సమీక్షించాలని, మున్సిపల్ పన్నుల వసూళ్లను 90 శాతానికి పెంచేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

### బయోమెట్రిక్ హాజరు.. సోలార్ పవర్ అమరిక

మున్సిపల్ సిబ్బంది హాజరు పర్యవేక్షణలో పారదర్శకత కోసం రెండు కొత్త బయోమెట్రిక్ యంత్రాలను వెంటనే కొనుగోలు చేయాలని, ప్రస్తుతం ఉన్న యంత్రాన్ని మరమ్మతు చేయించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారానే హాజరు నమోదు చేయాలన్నారు. కాగా, సమావేశంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల కోసం రూ. 4.68 లక్షల వ్యయానికి సభ ఆమోదం తెలిపింది. అలాగే మూడు కొత్త స్వచ్ఛ ఆటోల కొనుగోలుకు, మున్సిపల్ కార్యాలయంపై సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు ప్రతిపాదనలకు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. మిషన్ భగీరథ ద్వారా ప్రతి వార్డుకు నిరంతర తాగునీరు అందించాలని, ఎస్సీ కాలనీల్లో ఇంటి నంబర్లు లేని గృహాలకు నంబర్లు కేటాయించే ప్రక్రియపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

### స్వచ్ఛ ఆటోలకు జీపీఎస్ ట్రాకింగ్: కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రతిరోజూ పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని, చెత్త సేకరించే స్వచ్ఛ ఆటోల కదలికలను గమనించేందుకు వీలుగా 'జీపీఎస్ ట్రాకింగ్' వ్యవస్థను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బంది మరణించినా లేదా ఆరోగ్య కారణాలతో విధులు నిర్వహించలేని పరిస్థితి వచ్చినా.. వారి స్థానంలో కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించే అంశాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించాలన్నారు. మార్కెట్, బస్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యల నివారణకు టౌన్ ప్లానింగ్, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, తహసీల్దార్ విజయలక్ష్మి , ఏసీపీ సతీష్ బాబు, వివిధ వార్డుల కౌన్సిలర్లు మరియు పురపాలక సంఘ అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374